ఓటు హక్కు ఓ వజ్రాయుధం

- ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత : జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రపంచంలోనే అతిపెద్దప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో ఓటు హక్కు ఓ వజ్రాయుధమని, తన ఓటు హక్కుతో దేశాన్ని శాసించగల శక్తి ఓటర్లందరికీ ఉందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సభాభవన్ లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరవ్వగా ఆయ నతో పాటు జాయింట్

2

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 26 జనవరి 2025 | 8 పేజీలు

సీహెచ్‌సీలో పేదలకు అందని వైద్యం

- ఎక్స్‌రే ఆపరేటర్ డాక్టర్ డ్రైవర్ గా
- పరీక్షలు చేయకుండానే రిపోర్టు
- ఆ నలుగురిదే అక్కడ పెత్తనం
- అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా విఫలం
- ఇది సామాజిక ఆరోగ్య కేంద్రంలో తంతు

విశాలాంధ్ర - చెన్నూరు : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ డాక్టర్లు, పనిచేస్తున్న సిబ్బంది అందుకు అనుగుణంగా పనిచేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో పేదలకు వైద్య సేవలు అందడం లేదని, వైద్యులు అందుబాటులో ఉండరన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ పేదలకు వైద్యం కరువవుతోంది. ఇందుకు ఉదాహరణగా స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని చెప్పుకోవచ్చు.

2లో

విజయసాయికి జైలుకు పోతానన్న భయం

టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

2లో

సూపర్ సిక్స్....

సూపర్ ఫ్లాప్

- ఎన్నికల్లో చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలి
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎన్నికల ముందు చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి విజయ జ్యోతి కూటమి ప్రభుత్వాన్ని (టీడీపీ, జనసేన, బీజేపీ) డిమాండ్ చేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు థాలీ భజావో కార్యక్రమం పేరిట జిల్లా కలెక్టర్ కార్యాల యం ముందర ప్లేట్లు - స్పూన్లతో పెద్ద శబ్దం చేస్తూ మొద్దు నిద్రలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని నిద్రలేపే ప్రయత్నాన్ని కాంగ్రెస్ నాయకులతో, కార్యకర్తలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయ జ్యోతి విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి 227 రోజులు. (12-06-2024 నుండి 25-01-2025) ఇప్పటివరకు సంక్షేమ పెన్షన్లు, ఉచిత గ్యాస్ తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, పథకాలను అమలు చేయలేదన్నారు. కమిటీలతో, ప్రణాళికలతో కాలయాపన చేస్తున్నారన్నారు. బాబు షూరిటీ.... భవిష్యత్తు గ్యారంటీ అని... బాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా మూలన పెట్టార న్నారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3000 రూపాయలు నిరుద్యోగ భృతి,

2

హంద్రీనీవా కాలువ సామార్థ్యాన్ని...

పదివేల క్యూసెక్కులకు పెంచాలి

- హంద్రీనీవా కాలువ వెడల్పు చేసి సమాంతర కాలువ తక్షణమే ప్రారంభించాలి
- హంద్రీనీవా నీటిని చెరువులకు అనుసంధానం చేసి సాగునీరు ఇవ్వాలి
- చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ మరవ పనులను పూర్తి చేయాలి
- మదనపల్లి ప్రజలకు తాగునీరు అందించాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య

- వార్త మెయిన్‌లో

ఆల్ ఇండియా బ్యాట్మింటన్‌లో

ప్రథమ స్థానం సాధించిన విష్ణు

- వార్త 2లో

ప్రభుత్వం నుంచి ప్రజలకు సంక్షేమాలు వచ్చేంతవరకు...

ప్రజా పోరాటాలు కొనసాగిస్తాం

- వైసీపీ కడప జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి

- వార్త 2లో

అందని వైద్యం

(మొదటి పేజీ తరువాయి) అరకొరగా వైద్యులు ఉన్నప్పటికీ వైద్య సేవలు అందించకుండా రోగులను చిన్నచూపు చూస్తున్నారన్న విమర్శలు, ఆసుపత్రిలో అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా విఫలం అయిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరికరాలు ఉన్నప్పటికీ వాటిని వినియోగించిన పాపాన పోవడం లేదని తెలుస్తోంది. సుమారు 12 లక్షలు రూపాయలతో ఎక్స్ రే పరికరాన్ని ఏర్పాటు చేసినప్పటికీ ఆ పరికరం ఒకరోజు మాత్రమే ఉపయోగించారని అనంతరం ఏళ్లు గడుస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎక్స్ రే ఆపరేటర్‌గా ఓ ఉద్యోగిని నియమించినప్పటికీ ఆ పరికరం పనిచేయకపోవడంతో అతను నిరంతరం విశ్రాంతి తీసుకోవడంతో పాటు ఓ వైద్యురాలికి కారు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు అన్న విమర్శలు ఆసుపత్రి సిబ్బంది నుండి తెలుస్తుంది. అంతేకాక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ఓ నలుగురు కిందిస్థాయి సిబ్బంది ఆరోగ్య కేంద్రంపై పెత్తనం చలాయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఫార్మసిస్టులు ఉన్నప్పటికీ స్టాకిష్టులు, మెటర్నిటీ అటెండర్‌ల ద్వారా రోగులకు మందులు అందిస్తుండడం వలన వారికి మందుల గురించి తెలియక రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాక వైద్యులు సమయపాలన పాటించడం లేదని, సాయంత్రం వేళల్లో వైద్యులు ఉండకపోవడంతో వైద్య సదుపాయం లేకుండా పోతుందని రోగులు వాపోతున్నారు. పేషెంట్ పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పోతే పరీక్షలు చేయకుండానే రిపోర్టులు రాసి పంపుతున్నారని చెబుతున్నారు. ఇటీవల ఓ పేషెంట్ రిపోర్టులో చూపించాలని అడిగితే, చూపించకుండానే వారితో వాదనకు సిబ్బంది దిగారని చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోగులకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, అడ్మినిస్ట్రేషన్ తెలిసిన వారికి ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఓటు హక్కు ఓ వజ్రాయుధం

(మొదటి పేజీ తరువాయి) కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,ఆర్డీవో జాన్ ఇర్విన్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...దేశంలో పార్లమెంట్, అసెంబ్లీలకు ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే ఎంతో విలువైన ఓటరుకు ఓ ప్రత్యేక స్థానం ఉందన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ప్రజాస్వామ్య విలువలను చాటుకుంటూ ప్రపంచ దేశాలకు మన దేశం గీటు రాయిగా నిలిచిందన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ విలువైన ఓటును నమోదు చేసుకోవాలని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నిష్పక్షపాతంగా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మన విధిగా బాధ్యతాయుతంగా వినియోగించుకుని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కొత్త ఓటర్ల నమోదుపై ఓటుహక్కును అందరికీ కల్పించేందుకు ప్రతి ఏటా ఎన్నికల సంఘం విస్తృతంగా ప్రచారం చేస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. ఓటుహక్కును ఆన్‌లైన్‌లోనూ పొందేందుకు వెబ్‌సైట్‌లో లాగిన్ అయి ఓటుహక్కును దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఓటు అమ్మలాంటిది ఓటును అమ్ముకోరాదని అన్నారు. దుర్వినియోగం చేయరాదన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని... జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం ముద్ర అకాడమీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. స్థానిక కోటిరెడ్డి సర్కిల్ వద్ద భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, మెప్మా పిడి సురేష్ రెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, స్టెప్ సీఈవో సాయి గ్రేస్, డిఐఒ విజయ్ కుమార్, జిల్లా అధికారులు,జిల్లా ప్రతినిధులు,కలెక్టరేట్ సిబ్బంది,విద్యార్థులు సీనియర్ ఓటర్లు, తదితరులు పాల్గొన్నారు.

సూపర్ ఫ్లాప్

(మొదటి పేజీ తరువాయి) స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15000, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి రూ.15000 ఇస్తా మని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం, ప్రతి మహిళకు(వయస్సు 18-59) నెలకు రూ.1500 రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పారు కానీ ఆచరణలో మాత్రం ఉచిత గ్యాస్ సిలిండర్ ఒకటి మాత్రం ఇచ్చారని అన్నారు. కూట మి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపో వడంతో పేద విద్యార్థులు అర్ధాంతరంగా చదువులకు దూరం అవుతున్నారని, సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నాయని విజయ జ్యోతి మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే దాదాపు రూ.4000 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూటమినేతలకు వచ్చిన సూచనలు, వినతులు, యువగళంలో వచ్చిన రిప్రజెంటేషన్, జన వాణి రూపంలో జనసేనకు వచ్చిన వినతులు మరియు ఆన్లైన్లో వచ్చిన సూచనలు అన్ని క్రోడీకరించి ప్రజా మేనిఫెస్టో తయారుచేశాము అని చెప్పుకుంటున్న కూటమినేతలు సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని లేనియెడల ప్రజా ఆందోళన తప్పదని కాంగ్రెస్ పార్టీ కూటమినేతలను డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్, పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, నియోజకవర్గ కోఆర్డినేటర్లు ధ్రువ కుమార్ రెడ్డి, శివ మోహన్ రెడ్డి, ఇర్ఫాన్ భాష, అశోక్ రెడ్డి, అబ్దుల్ సత్తార్, మామిళ్ళబాబు, నందిమండలం విజయ్‌కుమార్, పీడీ సంజయకాంత, ఆసిఫ్‌ఖాన్, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రథమ స్థానం సాధించిన విష్ణు

విశాలాంధ్ర-పీలేరు: ఈనెల 17 18 19 మహారాష్ట్రలో జరిగిన ఆల్ ఇండియా బ్యాట్మెంటన్ పోటీలలో పీలేరుకు చెందిన వల్లెమ్మ మునస్వామి దంపతులకు చెందిన విష్ణువర్ధన్ ప్రథమ స్థానంలో నిలిచాడు. ఇంతకుముందు జరిగిన గ్రామీణ నియోజకవర్గ జిల్లా రాష్ట్ర జాతీయ పోటీలలో విష్ణువర్ధన్ ప్రథమ స్థానంతో గెలుపొందుతూ వచ్చారు. దీంతో పీలేరుకు చెందిన క్రీడాకారులు బండ వీధిలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ కుటుంబ సభ్యులు వైసిపి యువ నాయకులు మార్కండేయ శివ ముని క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలు కొనసాగిస్తాం

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్ : రాష్ట్రంలో అసలు పరిపాలన అనేది ఎక్కడ కాన రాలేదని వైసీపీ కడప జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఎక్కడ చూసినా మహిళలపై, దురాగతాలు, గంజాయి, పేకాట క్లబ్బుల పాలనే సాగుతోందని ఘాటుగా విమర్శించారు. ఇంతటి దుష్ట దుర్మార్గ పరిపాలన గతంలో ఎప్పుడు చూడలేదని అన్నా రు. ప్రభుత్వం నుంచి రావలసినవి వచ్చేంతవరకు ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. శనివారం వైసిపి కడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పి. రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో మట్టి నుంచి ఇసుక వరకూ దోచుకు తింటున్నారు అని పేర్కొన్నారు.దావోస్ విషయంలో జగన్ కి చేతకాలేదు అన్న చంద్రబాబు ఏమి తెచ్చాడు? అని ప్రశ్నించారు.దావోస్ నే ఇక్కడకు తెస్తానంటూ ప్రగల్భాలు పలికారు అన్నారు.మైదుకూరు వ్యక్తికి కోటు వేసి చర్చలు జరుపుతున్నారని అన్నారు.వీళ్ళ చేతగాని తనాన్నీ ఇప్పుడు కూడా జగన్ వల్లే రావడం లేదంటూ మాట్లాడుతున్నారు అని తెలిపారు.ప్రజలందరికీ వీళ్ళ చేతగానితనం, మోసం అర్థం అవుతోంది అని చెప్పారు. జగన్ ఉంటే బాగుండేది అని ప్రజలు ఆలోచిస్తున్నారు అన్నారు.మత్స్యకార భరోసా, అమ్మఒడి వంటి అనేక పథకాలకు నామాలు పెట్టాడు అని విమర్శించారు.కేవలం వైఎస్సార్సీపీ కార్యకర్తలను ఇబ్బందీ పెట్టడం తప్ప వీళ్ళు చేసింది ఏమీ లేదు అన్నారు.వీళ్ళ పరిపాలనకు దావోస్ పర్యటన నిదర్శనం,అక్కడ కూడా రెడ్ బుక్ రాజ్యాంగం తెలిసిపోయింది అని అన్నారు.ప్రభుత్వం నుంచి రావాల్సినవి వచ్చే వరకూ మేము ప్రజాపోరాటాలు చేస్తాం అన్నారు.. విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు పులి సునీల్ కుమార్, నిత్యానంద రెడ్డి, పాకా సురేష్, త్యాగరాజు, కరీముల్లా , జయచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

విజయసాయికి జైలుకు పోతానన్న భయం

- టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర - కడపకార్పొరేషన్: వైసిపి రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డికి వయస్సు మీద పడి, చేసిన పాపాలు గుర్తొచ్చి, ఎ,2 కేసులో ఎప్పుడు జైలుకు పోతానన్న భయం పట్టుకునే రాజ్యస భకు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి, వ్యవసాయం చేసుకుం టానని అంటున్నారని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి విమర్శించారు. శని వారం మీడియాతో మాట్లాడుతూ ప్రకృతి సంప దను కొల్లగొట్టి, విశాఖను నాశనం చేసిన విజయసాయి వ్యవ సాయం చేస్తే, మట్టి కలుషితం అయి మొక్కలు మొలవ వన్నా రు. గతంలో పెద్ద అని చూడకుండా చంద్రబాబును, ఆయన కుటుంబాన్ని వ్యక్తిగతంగా విమర్శించారని, తప్పు చేసిన వారు ఎప్పుడు తప్పించుకునే అవకాశం ఏమాత్రం ఉండకూడదని అన్నారు. చట్టం తన పని చేసుకు పోవాల్సిందే అన్నారు.

జమ్మలమడుగు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

- చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తుమ్మలమడుగు మున్సిపల్ చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నందు నగర పంచాయతీ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ వేల్పుల శివమ్మ మాట్లాడుతూ 2025 – 26 సంవత్సర మునకు అంచనా బడ్జెట్ రూ.16,38,09,815 ను కౌన్సిల్ ఆమోదించడం జరిగిందన్నారు. అనంతరం కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ ప్రతినెల కౌన్సిల్ సమావేశం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలో దోమల బెడద అధికంగా ఉందని ఫాగింగ్ చెయ్యాలన్నారు. పందులను నిర్మూలించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపడుతున్న కూడా పందులను పెంపకందార్లకు ఎలాంటి భయము లేదని అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని కౌన్సిలర్లు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్లు పోరెడ్డి రామలక్ష్మమ్మ, మంగదొడ్డి సింగరయ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

- తాహశీల్దార్, దామోదర్ రెడ్డి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల కేంద్రపరిధిలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని తాహశీల్దార్, దామోదర్ రెడ్డి వారి సిబ్బందితో కలిసి పాఠశాల విద్యార్థులతో కలిసి 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నుండి బద్వేల్ రోడ్డు వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం ఐదు రోడ్లు కూడలిలో మానవహారం చేపట్టి అనంతరం తాహశీల్దార్, దామోదర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు వినియోగించుకోవాలని ఓటు నోటుకు సమాజానికి చెట్టు ఐదేళ్లు ఓటును వందల భవిష్యత్తు గా భావించాలని ప్రతి ఒక్కరూ ఓటును అమ్ముకోవద్దని ఓటు హక్కు వజ్రాయుధం మారుమూల గ్రామాలలో జాతీయ యువకులు 18 సంవత్సరాలు నిండిన వారు ఓటును నమోదు చేయించుకొని ఓటు హక్కును పొందాలని భారత ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతోనే ఓటుహక్కును నియోగించుకున్న విధంగా చూడాలని బిఎల్వోలు బాధ్యత వారిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాల సిబ్బంది తెలుగుదేశం పార్టీ, మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం సీనియర్ నాయకులు ఎల్లటూరు సాంబశివరెడ్డి, పూజా శివ యాదవ్ లగసాని గంగరాజు సుధాకర్ యాదవ్ నాగయ్య పాఠశాల విద్యార్థులు వీఆర్వోలు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్ : తమ స్వయంసహాయక సభ్యులను దారుణంగా మోసగించిన ఆర్పీ వేదమణి, ఆమె కుమారుడు నిఖిల్‌పై తగిన చర్యలు చేపట్టిన తమకు తగిన న్యాయం చేయాలని కడపలోని విజయభారతి స్వయం సహాయక సంఘ సభ్యులు షేక్ మెహరాబీ, కృష్ణకుమారిలు కోరారు.ఈ మేరకు వారు మీడి యాతో మాట్లాడారు. తమ కష్టార్జితంలో పైసాపైసా కూడబెట్టి స్వయం సహాయక సంఘాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. అయితే ఆర్పీ వేదమణి, ఆమె కుమారుడు నికిల్ తమను మోసగిస్తూ సుమారు 37 లక్షల వరకు ఒకరికి తెలియకుండా మరొకరు డ్రా చేయడం జరిగిందన్నారు. ఈ విషయంగా తమకు న్యాయం చేయాలని పోలీసుస్టేషన్లో సంప్రదిస్తే సంబంధిత అధికారులకు విన్నవించుకోవాలని సూచించారన్నారు. అయితే తాము ఆయా అధికారులను కలిసినా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఆర్పీ వేదమణి కుమారుడు ప్రస్తుతం హైదరాబాదులో ఉంటుండగా అక్కడికి వెళ్లి విచారించగా మోసం చేసింది కాకుండా తమపైనే తప్పుడు కేసులు పెడతామని, తమకు అధికారులందరూ తెలుసని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడ న్నారు. చివరికి వారు విదేశాలకు వెళ్లిపోవాలని ప్రణా ళికలు సైతం రూపొందిం చుకున్నా రన్నారు. ఆర్పీ, అతని కుమారుడి చేతిలో దారుణంగా మోసపోయిన తమకు అన్ని విధాల న్యాయం చేయా లని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో బాధితులైన స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I KODURU SUBHASHI (OLD NAME) W/O KODURU ESWARAIAH R/O DNO.11-1A TRIMURTHY NAGAR, REDDYVARIPALLI, RAILWAY KODUR (ML), ANNAMAYYA (DT), A.P. PIN:516101. DECLARE THAT I HAVE CHANGED MY NAME AS KODURU SUBHASHINI (NEW NAME)

పట్ట కట్టి బూడిద తరలించాలి : సీఐ నరేష్‌బాబు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి (ఆర్టీపీపీ) వాహనదారులు పట్ట కట్టి మాత్రమే ఫ్లయాష్ బూడిదను తరలించాలని లేని పక్షంలో చట్టపర కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎర్రగుంట్ల సీఐ నరేష్‌బాబు హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక పోలీసు స్టేషన్ ప్రాంగణంలో టిప్పర్లు, లారీలు, ఇటాచ్‌ల యజమానులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. తడి బూడిదను తరలిస్తున్న నేపథ్యంలో అది రోడ్లపై పడి ఎండిన అనంతరం వాహనాల రాకపోకల సమయంలో గాలిలో కలుస్తోందని ఫలితంగా రోడ్లపై రాకపోకలు కొనసాగించే వాహనదారులకు తీవ్ర అసౌకర్యంగా మారుతోందని వారికి సీఐ వివరించారు. ఎండిన బూడిదను తరలించడంతో పాటు ఆ సమయంలో తప్పనిసరిగా పట్ట కట్టుకోవాలని సీఐ యజమానులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రయత్నాలు చేస్తే తాము సహించబోమని ఆయన హెచ్చరించారు.

ఓటే వజ్రాయుధం.. తాసిల్దార్ రామాంజనేయులు

విశాలాంధ్ర-రామాపురం : ప్రజా స్వామ్యంలో ఓటే వజ్రాయుధమని తాసిల్దార్ రామాంజనేయులు అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా శనివారం తహసిల్దార్ కార్యాలయం నుంచి మూడు రోడ్లు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేందుకు భారత ఎన్నికల సంఘం చేపడుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు నమోదు చేసుకొని ఓటు హక్కును ఆన్లైన్లో నమోదు చేసుకోవడానికి ఓటర్స్ హెల్ప్ లైన్ యాప్ ను అమల్లోకి తీసుకువచ్చింది అన్నారు.ఓటు శాతం పెంచేందుకు వికలాంగులు మహిళలకు యువకులు మహిళలకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసింది అన్నారు. ఓటు నమోదు వినియోగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు జనవరి. ఏప్రిల్. జూలై. అక్టోబర్. నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర-గాలివీడు:మండల కేంద్రంలో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు తాసీల్ధార్ భాగ్యలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయం నుండి సిబ్బందితో కలసి ప్లకార్డ్స్ ను చేత పట్టుకుని, ఓటు హక్కు గురించి నినాదాలు చేస్తూ ఊరేగింపుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆర్.ఐ బాలజీ,విఆర్వోలు, విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్టలో ఓటర్ల దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్టలో శనివారం ఒంటిమిట్ట తహసిల్దార్ రవణమ్మ ఆధ్వర్యంలో 15వ జాతీయ కోటల దినోత్సవ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమన్నారు ప్రభుత్వాలు మార్చే ఆయుధం ఓటు హక్కుఅన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ కార్డు పొందాలన్నారు ఓటుకు నోటు సమాజానికి చేటు నోటుమన భవిష్యత్తుకు చేటుఅనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కేఆర్ ఎం ప్రసాద్ ఒంటిమిట్ట చెరువు పాయకట్టు సంఘం వైస్‌చైర్మన్ కట్ట యానాదయ్యరెవెన్యూ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీని కలిసిన టీడీపీ నేత అమీర్ బాబు

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్ : కడపజిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జి. అశోక్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైనారిటీ నాయకుడు వి ఎస్ అమీర్ బాబు మర్యాద పూర్వకంగా కలిసి బొకె శాలువాకప్పి అబినందనలు తెలిపారు .అనంతరం నగరంలో శాంతి భద్రతలు నెలకొల్పాటలో పోలీసులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈయన వెంట టీడీపి జిల్లా అదికార ప్రతినిది. దళిత నాయకుడు ఆమూరి బాల దాసు. వక్ బోర్డు జిల్లమాజి చైర్మన్ అశ్రఫ్‌అలిఖాన్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - బద్వేలు : పట్టణంలోని నూతన మున్సిపల్ కార్యాలయంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయం నందు మరుగుదొడ్లు లేక ప్రజలు సిబ్బంది ముఖ్యంగా కార్యాలయానికి వచ్చేటువంటి మహిళలు ఇబ్బంది పడుతున్నారని తక్షణం మరుగుదొడ్లు నిర్మించి ఇబ్బంది పడుతున్న ప్రజా సమస్యలు తీర్చాలని వారు కోరారు అదేవిధంగా పార్క్ కోసం ఏర్పాటు చేసిన స్థలంలో చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేయాలని నీటి పన్నులు ఇంటి పన్నులు వసూలు చేసినప్పటికీ కనీసం ఆదివారం పూట అయినా పిల్లలతో ఆడుకోవడానికి చిన్న పాటి పార్కు కూడా లేకపోవడం శోచనీయమన్నారు. 130 కోట్ల నిధులతో బద్వేల్ పట్టణాన్ని బాగా అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్న పాలకవర్గం కనీసం మరుగుదొడ్లు కూడా నిర్మించలేకపోవడం దుర్మార్గమన్నారు ఇప్పటికైనా అధికారులు పాలకవర్గం తక్షణం మరుగుదొడ్ల నిర్మాణం. చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ పట్టణ కార్యదర్శి మునిరత్నం వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజ్ కమిటీ సభ్యులు మల్లేష్ నరసయ్య. సుబ్బారెడ్డి.సుధాకర్. నరసయ్య.భాషా. తదితరులు పాల్గొన్నారు.

528 పశువులకు చికిత్సలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక నగర పంచాయతీ పరిధి దొండపాడు రోడ్డులో శనివారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో 528 పశువులకు వైద్య చికిత్సలు చేశారు. ఈ ప్రాంతంలోని పశువైద్యులు మూగజీవాల సేవలో తరిస్తుండడం పట్ల పశుపోషకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ మునెయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆర్థికంగా లబ్ది పొందాలని సూచించారు.ఈ శిబిరంలో ఏడీ మునెయ్యతో పాటు పోట్లదుర్తి పశువైద్యులు డా.వై.జ్యోతి పాల్గొని పశువులకు చికిత్సలు చేయగా జనార్ధన్, తారానాధ్, రాజశేఖర్ సహకరించారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి - తాహసీల్దార్ సరస్వతి

విశాలాంధ్ర-చెన్నూరు : ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలని తాహసీల్దార్ సరస్వతి పేర్కొన్నారు. శనివారం జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ విద్యార్థులతో తాహసీల్దార్ కార్యాలయం నుండి బస్టాండు వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ మానవహారం ఏర్పాటు చేసి ఓటుపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఓటు వజ్రాయుధం లాంటిదన్నారు. ఆ ఓటే ప్రభుత్వాలను మార్చగలదని ఓటుకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. అనంతరం విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తాహసీల్దార్ వెంకటరమణ, ఆర్ఐ కౌశిక్, ఎలక్షన్ డేటా ఆపరేటర్ శివకుమార్, జూనియర్ అసిస్టెంట్ శివ, వీఆర్ఓలు భాస్కర్‌రెడ్డి, లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ దినోత్సవ వేడుకకు పార్టీలకతీతంగా హాజరవ్వాలి - ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు లో ఆదివారం జరిగే రిపబ్లిక్ దినోత్సవ వేడులకు పార్టీలకు అతీతంగా ప్రజలు హాజరవ్వాలని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్యాదవ్ కోరారు. మైదుకూరులో రిపబ్లిక్ దినోత్సవ వేడుక సందర్భంగా నూత నంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్, వేమారెడ్డి, పొట్టి శ్రీరాముల విగ్రహాలను ఆదివారం ఆవిష్కరించనున్నారు. ఈ ఆవిష్కరణలతో పాటు, మైదుకూరు రాయల్ సర్కిల్లో ఏర్పాటు చేసిన 101 అడుగల జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేయనున్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ, రిపబ్లిక్ వేడుక సందర్భంగా ఇప్పటికే అన్ని ఏర్పాట్లను మునిసిపల్ కమిషనర్ శ్రీనవాసరెడ్డి, మైదుకూరు తేదేపా నాయకులు పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు జెండా వందన కార్యక్రమానికి హాజరవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

ఎర్రగుంట్లలో ఓటర్ల దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఎర్రగుంట్ల పట్టణంలో ర్యాలీ జరిగింది. స్థానిక ముద్దనూరు రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద నుండి నాలుగురోడ్ల కూడలి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా తాహసీల్దార్ మండల తాహసీల్దార్ శోభన్‌బాబు మాట్లాడుతూ ప్రజా స్వామ్య మనుగడకు, దేశాభివృద్ధికి ఓటు మూలస్థంభం లాంటిదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ ఓటు హక్కుపై అవగాహన కల్పించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అర్హులైన యువతీ యువకులు ఓటు హక్కు పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మాంసం విక్రయాలు నిషేధం : కమిషనర్ జగన్నాధ్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : 76వ గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో నేడు ఆదివారం కమలాపురం నగర పంచాయతీ పరిధిలో మాంసం విక్రయాలు నిషేధించడం జరిగిందని నిబంధనలను అతిక్రమిస్తే చట్టపర చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర పంచాయతీ కమీషనర్ పగడాల జగన్నాధ్ హెచ్చరించారు. జంతువులను వధించి చికెన్, మాంసం అలాగే చేపల విక్రయాలు జరపరాదని అతిక్రమిస్తే సదరు యజమానులకు రూ.5వేలు జరిమానా విధించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

ఎర్రగుంట్లలో...గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎర్రగుంట్ల పట్టణంలో మాంసం విక్రయాలు నిషేధించడం జరిగిందని నిబంధనలు అతిక్రమిస్తే సదరు విక్రయదారులపై చట్టపర చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర పంచాయతీ కమీషనర్ శేషఫణి హెచ్చరించారు.

పనులలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్నటువంటి పనులలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని కమిషనర్. ఎన్. మనోజ్ రెడ్డి అన్నారు శనివారం మార్నింగ్ విజిట్‌లో భాగంగా ఓం శాంతి నగర్, చిలకల బావి, పోలీస్ గ్రౌండ్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ విజిట్‌లో ఇంజనీరింగ్, శానిటేషన్, మరియు టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులు పాల్గొన్నారు. ఓం శాంతి నగర్ రోడ్డు ప్యాచ్ వర్క్ పరిశీలన ఎంట్రెన్స్ వద్ద జరిగిన ప్యాచ్ వర్క్‌లను కమిషనర్ పరిశీలించి, ప్యాచ్ వర్క్ తర్వాత క్యూరింగ్ ప్రక్రియను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.తప్పిదాలపై అసిస్టెంట్ ఇంజనీర్ వార్డ్ అమెనిటీ సెక్రటరీపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోడ్డు, డ్రైనేజీ పనులు పూర్వ నిర్మాణాల తర్వాత క్యూరింగ్, రోడ్డు సేఫ్టీ చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి కి సూచించారు.చిలకల బావి ప్రజా సమస్యల పరిష్కారం కేసీ కెనాల్ ఎడమవైపున గృహాలకు రోడ్డు వసతిని కల్పించడంపై ఆదేశాలు. బ్రిడ్జి నిర్మాణం కోసం ఇంజనీరింగ్ విభాగం చురుకుగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, నారాయణస్వామి, శానిటరీ ఇన్స్పెక్టర్లు లక్ష్మీనారాయణ, వాళ్ళ ఫోన్ నెంబర్ నాగసుబ్బయ్య, ఏఈ చంద్రశేఖర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైఎస్ జయమ్మకు నివాళి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో వైఎస్సార్ ఘాట్ వద్ద శనివారం స్వర్గీయ వైఎస్ రాజారెడ్డి సతీమణి వైఎస్ జయమ్మకు మాజీ శాసన సభ్యురాలు వైఎస్ విజయమ్మ నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ అన్నారు. ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని పులివెందుల పట్టణంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందన్నారు. ఓటు వేస్తాను అనే ధీమాయే జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రాముఖ్యత అన్నారు.

ఆర్కేవ్యాలీ ట్రిబుల్ఐటీలో ర్యాలీ

వేంపల్లి మండలం ఆర్కేవ్యాలీ ట్రిబుల్ఐటీ కళాశాలలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపాలనాధికారి రవిశంకర్ మాట్లాడుతూ ఓటు అనేది ప్రతి పౌరుడికి వజ్రాయుధం వంటిదన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భగా ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటరు దీప్తి, ప్రోగ్రామ్ అధికారులు తిరుపతిరెడ్డి, అపర్ణ, కోనప్ప, డాక్టర్ విశ్వనాధరెడ్డి, డాక్టర్ అనిల్కుమార్రెడ్డి, రత్నకుమారి, ఇందుమతి జిలాని, శ్రీకాంత్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న గుత్తి సి.ఐ వెంకటేశ్వర్ రాజు

విశాలాంధ్ర-గాలివీడు: పెద్దూరు బ్రాహ్మణ వీధిలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామిని అనంతపురం జిల్లా గుత్తి సీ.ఐ బసవరాజు వెంకటేశ్వర్ రాజు దర్శించుకున్నారు. శనివారం తన స్వగ్రామమైన గాలివీడుకు విచ్చేసిన సందర్భంలో కుటుంబ సమేతంగా వారు శ్రీవారి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యులు సాధరంగా స్వాగతం పలుకగా, అర్చకులు గోపీ కృష్ణ ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిభ అవార్డుకు ఎంపికైన జవహర్ భాషా

విశాలాంధ్ర-పీలేరు: గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పీలేరు కు చెందిన ఏపిఎం జవహర్ బాషా ఎంపికయ్యారు. ఈ మేరకు నేడు ఆదివారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో జరిగే గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జవహర్ భాషా కు ప్రతిభ అవార్డుతో పాటు ప్రశంసా పత్రం అందుకోనున్నారు. ఆయన ఏపీఎం గా రాష్ట్ర ప్రభుత్వం కల్పించే ప్రతి రాయితీలు లబ్ధిదారులకు అందజేయడంలో విశిష్టత కనబరిచారు.

ప్రజా సమస్యల పరిష్కార దిశగా..

ఇస్లాంపురం ఉర్దూ హైస్కూలులో "మాక్ అసెంబ్లీ"

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని ఇస్లాంపురం ఉర్దూ ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ అసెంబ్లీ ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు బండి సుధాకర్రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార దిశగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఆకట్టుకుంది. విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇస్లాంపురం జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా మారి "నమూనా శాసన సభ సమావేశం" జరిగే విధానాన్ని కళ్లకుకట్టినట్లుగా నిర్వహించారు. ఈ అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష పాత్ర పోషించి సభ్యులు ప్రశ్నల వర్షం, అధికారపక్షం సమాధానాలతో సందడిగా సాగింది.స్పీకర్గా పి.నస్రీన్ తాజ్ ముఖ్యమంత్రిగా యమ్.ఆసిఫా ప్రతిపక్ష నేతగా యస్.మాహీన్, ఇలా విద్యార్థులు చేపట్టిన పాత్రలు ఆలోచింపజేశాయి.'మాక్ అసెంబ్లీ'లో రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులను ఊటంకిస్తూ ప్రశ్నల రూపంలో సంధిస్తూ సభను విజయవంతంగా నిర్వహించారు. ఇందులో ప్రజాప్రతినిధులుగా అభినయించిన విద్యార్థులు ప్రశ్నలు అడిగిన తీరు, సమాధానాలు చెప్పిన విధానం వీక్షకులను ఆకట్టుకుంది. విద్యార్థి దశలోనే సమకాలీన రాజకీయ అంశాలు, ప్రభుత్వ విధానాలపై అవగాహన కలిగే విధంగా మాక్ అసెంబ్లీని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎంతో చక్కగా విద్యార్థులు నిర్వహించడం అభినందనీయని, ఓటు విలువ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, ఓటర్లే ప్రజాస్వామ్యానికి మూలమని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు నమోదు చేసుకోనే విధంగా తమతమ కుటుంబ సభ్యులకు చైతన్యం కల్పించాలని విద్యార్థులకు కోరారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించి, అమలు చేయడం లోనే నిజమైన దేశభక్తి దాగి ఉందని తెలిపారు.. ఓటు హక్కు విలువ, మాక్ అసెంబ్లీ లో పాల్గొన్న విద్యార్థులకు ప్రతిభ సర్టిఫికెట్లను బహుకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, లలిత, హుస్సేన్ బి, అబ్దుల్ లతీఫ్, సనావుల్లా, యూనస్,ఇక్బాల్, ఫిర్దోస్ జహాన్, నరసింహాలు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలి :సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గం పెనగలూరు మండలంలో రాజకీయ అండ దండలతో భూకబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను రెవిన్యూ అధికారులు తక్షణం స్పందించి స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, పెనగలూరు మండల కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ మండల సహయ కార్యదర్శి ఈరి లక్ష్మినారాయణ అద్వర్యంలో తహశీల్దార్ డి అమరేశ్వరి కి వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఇంటి స్థలాలు, వ్యవసాయ బంజరు భూములు మంజూరు చేయాలని అనేక మార్లు ఆర్జీలు ఇచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. చెంగారెడ్డిపల్లి గ్రామ పొలం సర్వే నెంబర్లు 48/ఎ, బిలో ఉన్న భూమి కోట్ల రూపాయలు విలువ చేసే భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేదలకు పంచిపెట్టాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో 13 ఫిబ్రవరి 2025 న గురువారం ఉదయం పెనగలూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపడతామన్నారు.అనేక సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల నేటికీ ఇంటి స్థలాలు లేక ఒకే కుటుంబంలో 4 ఫ్యామిలీలు సంసారాలను సాగిస్తున్నారన్నారు.అక్రమ కేసులకు బయపడం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వాలు మారినా పేదల బతుకులు మారలేదన్నారు.

యూరియా కొరత తీర్చి రైతును ఆదుకోవాలి - సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : రైతు జీవనశైలిలో నిత్యం అవసర మయ్యే యూరియా ఆరు రోజుల నుంచి లేకపోవడం చాలా ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగుమస్తాన్, కేశవ, చెన్నయ్య పేర్కొన్నారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలో అధిక సంఖ్యలో రైతులు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారని, అలాగే మానవునికి నిత్యం తినే ఆహారంలో ఉప్పు ఎంత అవసరమో, రైతుకు ఏ పంట వేసినా యూరియా అంత అవసరమన్నారు. ప్రస్తుతం మొక్కజొన్న, సజ్జ, వరి, మిరప, టమోటా లాంటి పంటలకు సీజన్ టైములో వారంరోజుల నుండి ఒక్క షాపులో ఒక బస్తా యూరియా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పడుతున్నారని వారు మండిపడ్డారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని యూరియా కొరత తీర్చాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చొరవ తీసుకొని యూరియా, ఫాస్పేట్, పురుగుమందులు రైతుకు అందుబాటులో తీసుకురావాలని, వారు కోరారు అలాగే ప్రతి ఎరువులు, పురుగులు మందులు అంగడిలో రైతు నుండి ఆధార్ కార్డు తీసుకొని 350 రూపాయలు బస్తా కు డబ్బుల తీసుకుంటున్నారు అదే గ్రోమోర్ అయితే 260 రూపాయలు అందువలన గ్రోమోర్ కంపెనీలో ఎక్కువ మోతాదుల్లో ఎరువులు నిల్వ ఉంచాలని వారు కోరారు లేనిపక్షంలో రైతులతో రాష్ట్ర ఉద్యమముగా ముందుకు తీసుకుపోతామని వారు కోరారు.

జీరో సర్వీస్తో ఉపాధ్యాయ బదిలీలు నిర్వహించాలి :ఎస్టీయు

విశాలాంధ్ర-కడప రూరల్ : ఈ సంవత్సరం వేసవి సెలవులలో నిర్వహించబోవు ఉపాధ్యాయ బదిలీలను జీరో సర్వీస్ ప్రామాణికంగా తీసుకుని నిర్వహించాలని ఎస్టియు ఏపీ కడప జిల్లా శాఖ పాఠశాల విద్యాశాఖ కమీషనర్ విజయరామ రాజుని కలిసి విజ్ఞప్తి చేసింది. 2023 మే, జూన్ నెలలో పదోన్నతుల చేపట్టడం రాష్ట్రంలో ఆనాడు నూతన జిల్లాలు ఏర్పడడం వలన చాలామంది సుదూర ప్రాంతాలకు పదోన్నతిలో భాగంగా వెళ్లారని అలాగే ప్రస్తుతం డీఎస్సీ ద్వారా నూతన నియామకాలు చేపడుతున్న తరుణంలో జీరో సర్వీసుతో బదిలీలు నిర్వహిస్తే కొందరికి అయినా న్యాయం జరుగుతుందని ఎస్టీయు నేతలు అభిప్రాయపడ్డారు. అలాగే 8 సంవత్సరాల గరిష్ట పరిమితి కాకుండా 8 అకడమిక్ ఇయర్స్ గరిష్ట పరమతిగా బదిలీలు నిర్వహించాలని వారు కోరారు. నూతనంగా ఏర్పాటు చేయబోతున్న మోడల్ ప్రైమరీలకు ఒక పిఎస్ హెచ్ఎం పోస్ట్ అదనంగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

ఇక సొంత ఖర్చుతో ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకోవాలి: కమిషనర్

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని జగనన్న హౌసింగ్ కాలనీలో ప్లాట్ల యజమానులు ఇక నుంచి సొంత ఖర్చుతో నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని మున్సిపల్కమిషనరు రాముడు తెలిపారు.స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్, హౌసింగ్ డిఈ. రమణారెడ్డిలతో కలిసి జగనన్న హౌసింగ్ కాలని నందు జరుగుతున్న ఇంటి నిర్మాణాలపై వార్డు సచివాలయ అమెనిటీ సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాముడు మాట్లాడుతూ కాలనీలో ప్లాట్ నెంబరు 1 నుండి ప్లాట్ నెంబరు 4520 వరకు అలాగే ప్లాట్ నెంబరు 6144 నుండి ప్లాట్ నెంబరు 6976 వరకుగల ప్లాట్లను గతంలో రాక్రీట్ సంస్థకు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ సదరు నిర్మాణ సంస్థతో ఇంటి నిర్మాణ ఒప్పంద కాలపరిమితి పూర్తయినందున పై తెలిపిన ప్లాట్ నెంబర్ల యజమానులు రాక్రీట్ సంస్థ ఇప్పటి వరకు నిర్మించగా మిగిలిన ఇంటి నిర్మాణ పనులను ప్లాట్ ఓనర్లు తమ స్వంత ఖర్చులతో ఇంటి నిర్మాణము పూర్తి చేసుకుంటే ఆ మొత్తాన్ని ఇంటి యజమాని బ్యాంకి ఖాతాలో జమచేస్తామని తెలియ జేశారు.

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు : తహశీల్దార్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది అని తహశీల్దార్, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారిణి ఎస్ మహబూబ్ చాంద్ అన్నారు. 15వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ గల్లా వెంకటరమణ అద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలకమన్నారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ప్రజలకు దక్కిన వరం అన్నారు.ఈ వరాన్ని సద్వినియోగపరచుకుని తమ జీవితాలను తీర్చిదిద్దుకోవడంలోనే ఓటరు విజ్ఞత ఆధారపడి ఉందన్నారు.5 మంది సీనియర్ సిటిజన్స్ కు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. తహశీల్దారు కార్యాలయం నుంచి టోల్ గేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఓటర్లలో చైతన్యం తీసుకువచ్చారు.అక్కడ మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సూపరింటెండెంట్ ఎం శివకుమార్ ఆర్ఐ లక్ష్మిదేవి, సీనియర్ అసిస్టెంట్ మల్లిఖార్జున రెడ్డి, విఆర్ఓ లు,ఎలక్షన్ వింగ్ సుబ్బరాయుడు, విఆర్ఎ లు,అటెండర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

15వ జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని అన్ని శాఖల అధికారులు, విద్యా సంస్థలు, ప్రజాప్రతినిధులు భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల నుండి స్థానిక మూడు రోడ్ల కూడలి వరకు కళాశాల విద్యార్థులతో మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ రెడ్డెన్న, ఎస్.ఐ.రవీంద్రబాబు, శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి, ఏ.ఎస్.ఐ. మస్తానయ్య, డిప్యూటీ తహసిల్దార్ హరి, ప్రసాద్, మండల శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులేసు పాల్గొన్నారు.

మహెూన్నత సాహితీ మూర్తి తంగిరాల మృతికి సంతాపం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సాహితీ కురవృద్ధుడు తంగిరాల వెంకట సుబ్బారావు మృతి సాహితీ లోకానికి తీరని లోటు అని కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం తెలిపారు. జానపద సాహిత్యానికి ఎనలేని సేవగావించిన తంగిరాల సుబ్బారావు రేనాటి సూర్యచంద్రులు పేరుతో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంకటరెడ్డిపై విశేష పరిశోధన చేసి ఖ్యాతి ఘటించారు.

ఓటర్ల దినోత్సవం సందర్భంగా సిబ్బందిచే ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక గాంధీ పార్క్ వద్ద జాతీయ ఓటర్ దినోత్సవం సంధర్భంగా మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున సిబ్బందిచే ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా 1950వ సంవత్సరంలో నియమించారని, సదరు ఓటరు నమోదు 2011 జనవరి 25 నుండి ఎన్నికల దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఓటు హక్కు బాధ్యతగా భావించినప్పుడే మహనీయులు కలలు కన్నా సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మరియు అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రీవెన్ సెల్ అధ్యక్షులుగా మురళీధర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు నియోజకవర్గ గ్రీవెన్ సెల్ అధ్యక్షులుగా ఉప్పర మురళీధర్‌ను నియమించారు. ఈ సంధర్భంగా శనివారం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రొద్దుటూరు నియోజకవర్గ గ్రీవెన్ సెల్ అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు మాజీ ముఖ్య మంత్రి జగన్‌కు, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రైల్వేకోడూరు : మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని జగడంపల్లిలో శనివారం ఉదయం తెలుగు మహిళా నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం అద్వర్యంలో పంచాయితీ నిధులు 5 లక్షల రూపాయలతో, వినాయక నగర్ లో జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర అద్వర్యంలో 12 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ భక్తిశ్రద్ధలతో టెంకాయ కొట్టి ఘనంగా భూమి పూజ చేశారు.మెహతాజ్ బేగం అద్వర్యంలో ఎమ్మెల్యేకి, తాతంశెట్టి నాగేంద్ర కు,బత్తిన వేణుగోపాల్ రెడ్డి కి,పగడాల వెంకటేష్ కు, చంద్రశేఖర్ కు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. స్థానికులు అనేక సమస్యలను,ఆరోగ్య సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.స్పదించిన ఎమ్మెల్యే తప్పకుండా అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, పగడాల బ్రదర్స్ పగడాల వెంకటేష్, చంద్రశేఖర్, తెలుగుదేశంపార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పంచాయితీ రాజ్ డిఇఇ తిప్పన బాలనరసింహులు, మైనార్టీ మహిళా నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం, మహమ్మద్ జిక్రీ, మస్తాన్, అబ్బాస్,ముస్లిం సోదరులు, స్థానిక ప్రజలు, కాంట్రాక్టర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యతను సాధించడమే భారత్ ఉల్లాస్ లక్ష్యం :ఎంపిడిఓ రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర -మైలవరం : గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలలో అక్షరాస్యతను సాధించడమే భారత్ ఉల్లాస్ లక్ష్యమని మండల అభివృద్ధి అధికారి రామచంద్ర రెడ్డి అన్నారు. మైలవరం లోని మండల పరిషత్ కార్యాలయంలో వాలంటీర్లకు ఉల్లాస్ (సమాజంలో అందరికీ జీవిత కాల అభ్యాసం) కార్యక్రమం అమలుకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఏపీఎం వెంకటరమణ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, వాలంటరీ టీచర్లు, సంబదించిన అధికారులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు ముస్తాబైన పోలీస్ పెరేడ్ మైదానం, కలెక్టరేట్

విశాలాంధ్ర-రాయచోటి :అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఆదివారం నిర్వహించే 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని పండుగ వాతావరణంలో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పోలీస్ పెరేడ్ మైదానం సర్వం సిద్ధంగా ముస్తాబు అయిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని పోలీస్ పెరేడ్ మైదానంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కనుల పండువుగా ఉదయం 8:45 గంటలకు ప్రారంభం అవుతాయన్నారు. ఉదయం 8:50 గంటలకు జాతీయ పతాకం ఆవిష్కరణ అనంతరం పోలీసుల కవాతు (మార్చ్ ఫాస్ట్), ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల సందేశం, పోలీసు జాగిలాల విన్యాసాలు, జిల్లా ప్రగతిని చాటే శకటాల ప్రద‌ర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేస్తామన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు.

ప్రొద్దుటూరులో జూదాన్ని అరికట్టాలి-రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో పలు అసాంఘీక కార్యకలాపాలు జరుగుతున్నాయని ప్రధానంగా జూదం విచ్చల విడిగా జరుగుతున్నదని, అరికట్టేందుకు జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 2014 నుండి 2019వరకు జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా జూదం అరికట్టేందుకు క్లబ్‌లు మూత పడ్డాయని అన్నారు. ప్రొద్దుటూరులో కూడ రెండు క్లబ్‌లు మూతపడ్డాయని గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి గతంలో పనిచేసిన జిల్లా ఎస్పీతో మాట్లాడి జార్జిక్లబ్, సుందరాచార్యుల క్లబ్‌లో జూదం ఆడేందుకు ఎలా పర్మిషన్ ఇస్తున్నారని ప్రశ్నించారు. క్లబ్‌లో జూదం ఆడేందుకు పోలీసు అధికారులు ఎలా పర్మిషన్ ఇస్తారని ప్రశ్నించారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ఒత్తిడితో క్లబ్‌లో జూదం జూదం ఆడిస్తున్నారని అన్నారు. క్లబ్‌లో జూదం ఆడడమే కాకుండా, అక్రమ ఇసుక రవాణా, మట్కా. జూదం, క్రికెట్ బెట్టింగ్, రేషన్ బియ్యంఅక్రమ రవాణాపై పోలీసులు వెంటనే నిఘా పెట్టి చర్యలు చేపట్టాలన్నారు. ఇలా అసాంఘీక కార్యకలాపాలు జరుగుతుంటే పోలీసులకు, అధికార పార్టీ నేతలకు మామూళ్లు అందుతున్నాయన్న అనుమానం ప్రజలలో ప్రజలలో ఉందన్నారు. ఏది ఏమైనప్పటికి జిల్లాకు కొత్తగా వచ్చిన జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్, ప్రొద్దుటూరు డీఎస్పీ పూతి భావనలు ప్రొద్దుటూరులో జరిగే అసాంఘీక కార్యకలాపాల్లో ప్రత్యేక దృష్టి సారించి అరికట్టాలని ఆయన కోరారు. లేని పక్షంలో జార్జ్ క్లబ్ ఎదుట ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈసమావేశంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి, ఎంపీపీ శేఖర్ యాదవ్, వైస్ చైర్మెన్ సీఎస్ ఖాజా, కౌన్సిలర్లు మునివంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

మాల మహానాడు జిల్లా అధ్యక్షులుగా జేష్టాది భాస్కర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పి.వి రావు మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులుగా జేష్టాది భాస్కర్‌ను నియమిస్తూ ఆ మేరకు జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచ నాగమల్లేశ్వరి నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా జేష్టాది భాస్కర్ మాట్లాడుతూ పీ.వి రావు మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులుగా జాతీయ అధ్యక్షులు ఆదేశాల మేరకు నన్ను నమ్మి 30సంవత్సరాల చరిత్ర కలిగిన పీవీ రావు మాల మహానాడులో కడప జిల్లా అధ్యక్షునిగా నన్ను నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తరతరాలుగా మా దళిత వర్గాలు, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కడప జిల్లా వ్యాప్తంగా పోరాటం చేసి జాతిని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గూడం చెరువు సంపత్‌కుమార్, శ్రీపతి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానంతో పేదల ఆకలి తీరుస్తున్న చల్లా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అన్నదానముతో చల్లా రాజగోపాల్ యాదవ్ పేదల ఆకలి తీరుస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ ధియోటర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి శనివారము కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడమే కాకుండా పౌర్ణమి రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నదానముతో పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేరుస్తున్నామన్నారు. అన్నదానముతపాటు, పేదల విధ్యార్థుల విద్యాభివృద్ధికి, పేద మహిళలకు ఉచిత వివాహాలు చేస్తూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో రామయ్య గౌడ్, పుల్లయ్య గౌడ్, చల్లా రవి, సీతంపల్లె రమణ, శివ, శ్రీనివాసులు యాదవ్, రామ్మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

యువత ఓటు హక్కు దేశ భవిష్యత్తుకు పునాది :సబ్ కలెక్టర్ నైదియాదేవి

విశాలాంధ్ర -రాజంపేట: యువతి యువకులందరూ 18 సంవత్సరాలు నిండిన తర్వాత తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, అలా చేసుకున్నప్పుడే దేశ భవిష్యత్తు, అభివృద్ధికి పునాది ఏర్పడుతుందని రాజంపేట సబ్ కలెక్టర్ నైదియాదేవి తెలిపారు. శనివారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయ సభవనంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు ఓటరు దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించారు. చివరగా పాత బస్టాండు నాలుగు కూడలి రోడ్డులో మానవహారంగా ఏర్పడి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ సిటిజనులను, నూతన ఓటర్లను, వికలాంగ ఓటర్లను సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట తహసిల్దార్ పీరు మున్ని, ఆర్ఐ శేషం రాజు, సీనియర్ అసిస్టెంట్ కుమార్ స్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు టీ. లక్ష్మీనారాయణ, మిరియాల సురేఖ లతోపాటు ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

హా ఫీజ్ అయూబ్ సాహెబ్ హజరత్ ఆకస్మిక మరణం తీరని లోటు

విశాలాంధ్ర - బద్వేలు : స్థానిక ఫాతిమా మజీద్ లోని కాంప్లెక్స్‌లో స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో శనివారం శాంతి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయూబ్ హజరత్ఆకస్మిక మరణం చాలా బాధాకరమని బద్వేల్ పట్టణ ముస్లిం ప్రజలకు తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలోని అతి పెద్దదైన ఫాతిమా మస్జిద్ నందు తొలి గురువుగా అనేక సంవత్సరాలు పేషఇమాంగా మత గురువుగా ప్రార్థనలు జరిపిఆయన అనేక సేవలందించారన్నారు. తదనంతరం బద్వేల్ పట్టణంలోని జామియా మసీదులో అనేక సంవత్సరాలుగా ప్రార్థనలను అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు ఎస్.ఏ సత్తార్, కేబి రసూల్, ఖాజాగౌస్, అంజాద్ భాష, కేఎంఆర్ భాష తదితరులు ఈ సభలో పాల్గొన్నారు.

నేడు రాజంపేటలో మాంసం దుకాణాలు బంద్ చేయాలి :మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర -రాజంపేట: రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం రాజంపేట పట్టణంలో ఎవరు కూడా రాజంపేట లో మటన్, చికెన్ దుకాణాలను తెరవకూడదని రాజంపేట మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం పట్టణంలోని మటన్, చికెన్ దుకాణ యజమానులకు తన సిబ్బంది ద్వారా నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పురపాలక సంఘం పరిధిలో మటన్, చికెన్, చేపలు విక్రయించరాదని, మటన్ చికెన్ చేపల విక్రయ యజమానులకు అందజేసిన నోటీసులో పేర్కొన్నారు. అదేవిధంగా రెస్టారెంట్లు, చిన్నచిన్న హెూటలలో కూడా మాంసం సర్వ్ చేయరాదని పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే వారికి రూ.5000 జరిమానా నిర్మొహమాటంగా విధిస్తామని హెచ్చరించారు.

9 మంది పేకాట రాయుళ్ళు అరెస్ట్

50వేల 60 నగదు స్వాధీనం

విశాలాంధ్ర-సుండుపల్లె : మండల పరిధిలోని పెదినేనికలువ పంచాయతీ చెరుకువాండ్లపల్లె సమీపంలో మామిడి తోటలో పేకాట ఆడుతున్న పక్క సమాచారంతో ఎస్సై ముత్యాల శ్రీనివాసులు సిబ్బందితో పేకాట స్థావరంపై దాడి చేసి 9 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 50 వేల 60 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

ఆరోగ్యపథకం విద్యార్థులకు వరం

విశాలాంధ్ర-పులివెందుల: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా చేపట్టిన రాష్ట్రీయ బాలఆరోగ్యకార్యక్రమం ప్రభుత్వ పాఠశాల పేదవిద్యార్థులకు ఒక వరం లాంటిదని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి సుభాషిణి అన్నారు. లింగాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో గల అన్నిపాఠశాలల్లో ఉన్న విద్యార్థులందరికీ సంపూర్ణ, సమగ్ర వైద్యపరీక్షలు నిర్వహించి, వారికి ఉన్న సూక్ష్మ, స్థూల ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలో గుర్తించి, వైద్యచికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాదకర వ్యాధులను నివారించేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రీయ బాలఆరోగ్య పథకంలో భాగంగా లింగాల మండలకేంద్రంలోని ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూలులో వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్రీయ బాల ఆరోగ్యకార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల ఎత్తు, బరువు, కంటి చూపు, రక్తహీనత ఇతర అనారోగ్య సమస్యలను గుర్తించి, నమోదు చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలోకమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాం, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్ రెడ్డి, వికలాంగుల విద్యాసహాయకులు రఘునాథరెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణమోహన్, సురేష్ రెడ్డి, షరీఫ్, వైద్యఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ ఎదుట సీపీఐ వ్యక్తిగత అర్జీలతో ఆందోళన

విశాలాంధ్ర-కడప రూరల్ : పట్టణ ప్రాంతాల్లో ఇంటి అద్దెలు కట్టుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణం తక్షణం చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 27న కలెక్టర్ కార్యాలయం వద్ద వ్యక్తిగత అర్జీలు కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని సిపిఐ నగర సహాయ కార్యదర్శి కేసి.బాదుల్లా విజ్ఞప్తి చేశారు. శనివారం కడప నగరంలోని నకాష్, కుమ్మరకుంట, ఖలీల్ నగర్ ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు సంబంధించిన వ్యక్తిగత అర్జీలను పూర్తి చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం పట్టణంలోని పేద ప్రజలకు 2 సెంట్లు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు చొప్పున ఇస్తామని మంత్రివర్గంలో నిర్ణయం చేయడాన్ని స్వాగతిస్తున్నామనీ ప్రస్తుత పరిస్థితుల్లో సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా ఐదు లక్షలకు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చినటువంటి సెంటు స్థలంలో ఇల్లు కట్టుకోలేక, ప్రభుత్వం మంజూరు చేసిన 1,80,000 రూ ఏమాత్రం ఇంటి నిర్మాణానికి సరిపోక ఆనాడు మెజారిటీ ప్రజలు ఇంటి నిర్మాణానికి ముందుకు రాలేదన్నారు. జనవరి 27న కడప కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ఆందోళన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులుజి. ఈశ్వరయ్య, జిల్లాకార్యదర్శి గాలిచంద్ర హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఎస్.గౌస్, మహబూబాషా తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన రాజంపేట ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర-రాజంపేట: అన్నమయ్య జిల్లా రాజంపేట నూతన ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మనోజ్ రామ్నాథ్ హెగ్డేను శనివారం రాజంపేట ప్రెస్క్లబ్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో శాలువాతో సత్కరించి మేమెంటో అందజేశారు. అనంతరం ప్రెస్ కమిటీ సభ్యులతో పలు సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ప్రెస్క్లబ్ అధ్యక్షులు భాస్కర్, ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు, కార్యదర్శి మందా శివయ్య, కోశాధికారి సునీల్, సీనియర్ పాత్రికేయులు జీవి పి ఆర్ కె రాయల్, కమిటీ సభ్యులు దివాకర్, నరసింహ, మధుసూదన్ నాయుడు, దుర్గయ్య, శివ పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-సంబేపల్లె: ఓటు అనేది ఓ వజ్రాయుధం లాంటిదని ఆ ఓటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం విద్యార్థులతో కలిసి తాసిల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంబేపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ లో వృద్ధ ఓటర్లను సన్మానించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు నమోదు చేసుకుని ఎన్నికల్లో తమ ఓటు హక్కును నమోదు చేసుకొని మంచి నాయకున్ని ఎన్నుకోవాలి అన్నారు.నాయకుల ప్రలోభాలకు గురికాకుండా సరైన నాయకుని వైపే దృష్టి పెట్టి ఎన్నుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామని విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్: డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తామన్న సూపం సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి ఎద్దేవాచేశారు.ప్రస్తుత చూస్తుంటే రాష్ట్రం పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టయిందన్నారు. జగన్ పాలనలో పెనం మీద వుంటే కూటమి పాలనలో నిప్పుల పొయ్యిలో పడ్డట్టు అయిందన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చే దానికి ప్రధాన కారణాలు జగన్ ప్రభుత్వ వైఫల్యాలు, కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు.ప్రజలు సూపర్ సిక్స్ హామీలను నమ్మి కూటమిని గెలిపించారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చి 7 నెలలు గడచినా సూపర్ సిక్స్ హామీలలో ఒకటి తప్ప మిగతావి అమలు కావడం లేదని తెలిపారు. ఇంతన్న దంతన్న డే గంగ రాజు,ముంతమామిడి పండన్నడే గంగరాజు అని మోహన్ బాబు నటించిన అప్పు చేసి పప్పు కూడు సినిమాలోని పాట గుర్తుకొస్తోందన్నారు. సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని తెలిపారు. నిరుద్యోగ భృతి క్రింద నెలకు రూ.3000లు ఇస్తామన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులు వున్నారు.ఏడాదికి రు 7200 కోట్లు విడుదల చేయాలి.ఇంతవరకు పైసా ఇవ్వలేదు. .ఆ విధంగా కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతను నమ్మించి మోసగించింది. .తల్లికి వందనం పథకం క్రింద స్కూలుకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15,000 లు ఇస్తామన్నారు. 83లక్షల మంది విద్యార్థులు వున్నారు. ఏడాదికి రూ.12,450 కోట్లు ఇవ్వాలి. ఇప్పటివరకు పైసా ఇవ్వలేదు. ఈ విధంగా తల్లులను,పిల్లలను నమ్మించి మోసగించింది. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు ఏటా రూ.20,000 లు ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు.రాష్ట్రంలో 53.52 లక్షల మంది రైతులు న్నారు.ఏడాదికి రు 10,706 కోట్లు ఇవ్వాలి. ఇప్పటివరకు పైసా ఇవ్వలేదు.ఈ విధంగా అన్నదాతలను నమ్మించి మోసగించిం దన్నారు. మహిళలు19 ఏళ్ల నుంచి 59 ఏళ్లవరకు ప్రతి మహిళకు నెలకు రు 1500 ఇస్తామన్నారు.రాష్ట్రంలో 2.07 కోట్ల మంది వున్నారు.రు37,313 కోట్లు ఇవ్వాలి.పైసా ఇవ్వలేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని ఇచ్చారు.ఇప్పటివరకు అమలు కాలేదు..బీసీ,యస్సీ,ఎస్టీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ అన్నారు.17 లక్షల మంది వుంటారు.రూ.8160 కోట్లు ఇవ్వాలి. పైసా ఇవ్వలేదని వెల్లడించారు. ఏరు దాటినంతవరకు ఓడ మల్లన్న, ధాటాక బోడి మల్లన్న అన్న చందంగా ఉందన్నారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా సూపర్ సిక్స్ హామీ లను చంద్రబాబు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రహదారి నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు చెక్

విశాలాంధ్ర-పులివెందుల: రహదారి నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చని మోటారు వాహనాల ఇన్స్పెక్టరు ప్రసాద్ అన్నారు. స్థానిక లయోలా డిగ్రీ కళాశాలలో 36వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవరు లైసెన్సు కలిగి ఉండాలన్నారు. అలాగే యూనిఫామ్ కూడా ధరించి ఉండాలన్నారు. అధికలోడు చట్టవిరుద్దమన్నారు. సెల్ఫోన్లో మాట్లాడుతూ అలాగే మద్యం సేవించి వాహనం నడపడం కూడా చట్టరీత్యానేరమన్నారు. అలాగే సీటు బెల్టు, శిరస్త్రానం కూడా తప్పని సరిగా ధరించాలన్నారు. చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు ఏటా రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. కావున ప్రతి ఒక్కరూ రహదారి నియమ, నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాస్‌తో అక్షరాస్యత సాధిద్దాం : ఎంపీడీఓ రామచంద్ర

విశాలాంధ్ర-సంబేపల్లె: చిన్నతనంలో చదువుకు నోచుకుని 15 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు చదవడం రాయడం విల్లాస్ కార్యక్రమం ద్వారా వారిలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతతో మెరుగైన జీవన ప్రమాణాలను సాధించడమే ఉల్లాస్ ముఖ్య లక్ష్యమని ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వాలంటరీలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఐదు ప్రధాన అంశాలపై ఉల్లాస్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాలలో వాలంటీర్ల ద్వారా నిరంతరం ఈ ప్రక్రియను కొనసాగిస్తామని తెలిపారు. ప్రస్తుత డిజిటల్ పరంగా ఎదుర్కొంటున్న సమస్యలు వాటి కథలపై సాంకేతిక పరంగా వివరిస్తూ వారిలో పరిజ్ఞానాన్ని నింపుతామన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ పథకాన్ని విజయవంతం చేయాలని కోరారు. వాలంటీర్లకు పలు సూచనలు సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్ డి సురేష్, వెలుగు ఏపీఎం, సంజీవరాజు, వెలుగు సమైక్య మండల అధ్యక్షులు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోండి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి ఒక్కరూ దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ శాంతకుమార్ అన్నారు. పట్టణ పరిధిలోని బాకరాపురంలో శనివారం వైద్యాధికారి శాంత కుమార్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే వెనుకు బడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లోని బాలికలకు మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా,బోదకాలు మెదడువాపు వ్యాధి వంటి వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా శాంత కుమార్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి ప్లాస్మోడియం అనే పరాన్న జీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడ అనాఫిలిస్ అనే దోమ కుట్టడం ద్వారా వస్తుందన్నారు. డెంగ్యూ వైరస్ ఇన్ఫెక్ట్ అయిన దోమకాటు తరువాత 3 నుండి14 రోజులలో రావచ్చు.ఇది ఆడ ఈడీస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది ఈడీస్ దోమ పైన తెల్లని చారులు ఉంటాయని దీనిని టైగర్ దోమ అని కూడా అంటారన్నారు. మెదడువాపు ఇది కూడా ఒక వైరస్ వలన కలిగే వ్యాధి అని 2 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలు ఈ వ్యాధి బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటుందన్నారు. దోమ కాటుకు గురైన నాలుగు నుండి ఆరు రోజులకు లక్షణాలు కనిపిస్తాయి. బోధ వ్యాధి క్యూలెక్స్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది ఈ వ్యాధి ప్రాణాంతకం కాకపోయినప్పటికీ,తీవ్రమైన శారీరిక తద్వారా మానసిక ఇబ్బందులను కలుగజేస్తుందన్నారు. ఈడీస్ దోమ కుట్టడం ద్వారా ఈ వ్యాధి వస్తుందన్నారు. ఈ వైరస్ ఉన్న ఈడీస్ దోమకుట్టిన 3 నుండి 12 రోజుల లోపల చికెన్ గున్యా జ్వరం వస్తుంది. అని పై వ్యాధులకు సంబంధించిన లక్షణాలు ఉన్నట్లయితే ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాల న్నారు. ఈ కార్యక్రమములోమలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, సురేష్ ఆరోగ్య కార్యకర్తలు ప్రేమలత, సావిత్రి ఆశా కార్యకర్త సావిత్రి. ప్రిన్సిపాల్ హరిత, సుష్మ పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన టిఎన్ఎస్ఎఫ్ బృందం

విశాలాంధ్ర-కడపకార్పొరేషన్: వైఎస్ఆర్ కడప జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఈ.జి అశోక్ కుమార్ ను శనివారం టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ తో కూడిన బృందం ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి స్వాగతం పలికారు...జిల్లాలో కళాశాలల వద్ద ర్యాగింగ్, మాదకద్రవ్యాలు, డ్రగ్స్, వ్యసనాలపై ఉక్కు పాదం మోపాలని మహిళ విద్యార్థినిల రాకపోకల సమయంలో ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని కోరారు అనంతరం కడప జిల్లా టిఎన్ఎస్ఎఫ్ రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్ను అందించారు ఈ కార్యక్రమంలో నాయకులు ఉదయ్, బిల్లా నవీన్, అమృత్, ఫరీద్, ఆసిఫ్, ముజీబ్, రాజశేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

విశాలాంధ్ర-నందలూరు : నందలూరు మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల తహసీల్దార్ అమర్నాథ్ అధ్యక్షతన జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ శాలువాతో సన్మానించి వారికి సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. మొదట ఓటు హక్కు పొందిన వారిని కూడా సన్మానించారు. ఓటుతో దేశ నాయకులను యెనుకొనే హక్కు రాజ్యాంగం కల్పించింది. కనుక ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ జ్యోతి, సీనియర్ అసిస్టెంట్ జయభారతి, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రౌఫ్ భాష, విఆర్వోలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి :ఏఎస్ఐ సుబ్బరాయుడు

విశాలాంధ్ర-నందలూరు : నందలూరు మండలంలో గల ప్రధాన రహదారిలో తిరిగే వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ఉపయోగించాలని ఎఎస్ఐ సుబ్బరాయుడు. తెలియజేశారు. ఈ సందర్భంగా రోడ్డు మార్గాన తిరిగే వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్లక్షం వహిస్తే భారీగా జరిమానా విధించడం జరుగుతుందని ఆయన అన్నారు. వాహన దారులను ఆపి హెల్మెట్ తమ ప్రాణాలకు రక్ష అని, అలాగే వాహనానికి సంబంధించిన పత్రాలు తప్పనిసరి అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవం నాడైనా మాంసపు,మద్యం దుకాణాలు మూత పడేనా?

విశాలాంధ్ర-గాలివీడు : గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని మద్యం, మాంసం విక్రయాలు ఆపేయాలన్న అధికారులు సూచనలు ప్రకటనలకే పరిమితమౌతున్నాయి తప్ప ఆచరణకు నోచుకోవడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. జాతీయ పండుగలైన ఆగస్ట్ 15 స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి 26 గణతంత్ర దినోత్సవం, అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజుల్లో ప్రతీ ఏటా గాలివీడు మండలంలో మాంసం, మద్యం విక్రయాలు విచ్చలవిడిగా కొనసాగడం పరిపాటిగా మారిపోయింది. ఈ ఏడైనా అధికారులు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమిస్తారా అనే సందేహాలు బలంగా వినిపిస్తున్నాయి. చర్యలు తీసుకోవడం అటుంచితే కనీసం మాంసం దుకాణాల వద్దకు వెళ్లి స్వచ్ఛందంగా బంద్ పాటించాలని హెచ్చరించిన పాపాన పోలేదని అధికారుల తీరుపై ప్రజానీకం మండిపడుతున్నారు.

అంబేద్కర్ ఆశయాలను పాటిద్దాం

విశాలాంధ్ర- పులివెందుల : సం విధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం పులివెందుల మండలం ఎర్ర బల్లి హరిజనవాడ లో 130వ పోలింగ్ బూతు నందు ఘనంగా జరుపుకున్నారు. బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడుమూర్తి శ్రీరాములు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలందరూ పాటించాలని ఆయనను గౌరవించాలన్నారు.ముందుగా జాతీయ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ కు స్వచ్ఛందంగా క్షమాపణలు చెప్పాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులను అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎర్ర బల్లి హరిజనవాడ గ్రామ ప్రజలు .పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఓటు హక్కే కీలకం : కలెక్టర్ శ్రీధర్

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఓటు హక్కే కీలకమని, ఓటు వేయడం పౌరుల హక్కు మాత్రమే కాదు బాధ్యత కూడా అని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శనివారం జనవరి 25వ తేదీన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాయచోటిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి కలెక్టర్ బంగ్లా వరకు జరిగిన ఓటర్ల దినోత్సవ ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. 1950 జనవరి 25న భారతదేశ ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన తేదీని జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ప్రజాస్వామ్యానికి వెన్నెముకగా నిలిచే పౌరులందరి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ దినోత్సవ ముఖ్య లక్ష్యం అన్నారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న పౌరులతో భారతదేశ ఎన్నికల సంఘం రూపొందించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థుల వయో పరిమితి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర- పీలేరు :పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థుల వయో పరిమితి సమస్యను పరిష్కరించాలి అని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ కూటమి ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ 28 నవంబరు 2022 న అప్పటి వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ఆధారంగా పోలీసు కానిస్టేబుల్ పోస్టులకు అర్హత ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు అని అన్నారు. 22 జనవరి 2023 న రాత పరీక్ష కూడా నిర్వహించడం జరిగిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి గారు స్పందించి అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేహదారుఢ్య పరీక్షల్లో తిరస్కరించబడినఅభ్యర్థులతోన్యాయపోరాటానికిసిద్ధమవుతామని హెచ్చరించారు.

రైతుల భూ సమస్యలను పరిష్కరించిన రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర- కలికిరి : స్థానిక మండల కేంద్రంలో శనివారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో భానుమూర్తి రావు, తహసిల్దార్ మహేశ్వరి బాయ్,ఎంపీపీ నూర్జహాన్ ,ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో భానుమూర్తి రావు, ఎంపీపీ నూర్జహాన్లు సమావేశాన్ని ప్రారంభించి ప్రభుత్వ పథకాల ద్వారా జరుగుతున్న పనులపై వివరాలను తెలియ చేయవలసిందిగా కోరారు,ఈ సందర్భంగా మండల తహసిల్దార్ మహేశ్వరి బాయ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రి సర్వే ద్వారా గ్రామంలో ఉన్న రైతుల భూములపై పొరపాట్లు జరిగాయని అన్నారు ,నేటి మన రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారన్నారు. ఈ రెవెన్యూ సదస్సులలో కలిగిరి మండలంలోని 14 పంచాయతీ గ్రామాల నుండి సుమారు 12 వందలు అర్జీలు వచ్చాయని ఆఅర్జీలను ఆన్లైన్ చేసిన తర్వాత 175 మంది రైతులకు వారి భూములను సమస్యను పరిష్కరించామని తెలిపారు, మీగిలిన రైతులభూ సమస్యలను కూడా అతి త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.తర్వాత హౌసింగ్ బి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూగత ప్రభుత్వంలో పేద ప్రజలకు ప్రభుత్వం పక్కా గృహాలను మంజూరు చేసినదని ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారు తమ పక్క గృహాలను పూర్తి చేయలేకపోయారని నేటి మన రాష్ట్ర ప్రభుత్వం వెలుగు కార్యాలయం ద్వారా ఆర్థికాన్ని సాయం చేస్తున్నారని, ఈ ఆర్థిక సహాయంతో పెండింగ్లో ఉన్న గృహాలను 20 25 మార్చి 31 లోపు పూర్తి చేయాలని తెలిపారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి వివరాలను సర్వసభ్య సమావేశంలో తెలియచేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో.. ఓటు వజ్రాయుధం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.సాయిశ్రీ పిలుపునిచ్చారు. శనివారం 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఓటరు చైతన్య అవగాహనా ర్యాలీని జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆర్డీవో కార్యాలయం నుండి జమ్మలమడుగు ప్రధాన రహదారుల వరకు నిర్వహించి పాత బస్టాండ్ సర్కిల్ కు చేరుకుంది.ర్యాలీలో కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు తాహసిల్దార్ శ్రీనివాస రెడ్డి, అర్బన్ సీఐ లింగప్ప, సిడిపిఓ రాజేశ్వరి, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ వివేకానంద రెడ్డి, ఎస్సై రామకృష్ణ, రెవెన్యూ అధికారులు,పోలీసులు, కళాశాల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిత్య లో ఎడబ్ల్యు క్లౌడ్ కంప్యూటింగ్ వర్చువల్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర-మదనపల్లె: స్థానిక పుంగనూరు రోడ్డు లోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఇటీవల ఎడబ్ల్యు క్లౌడ్ కంప్యూటింగ్ - టూల్స్ మరియు సర్వీసెస్‌పై అత్యంత విజయవంతమైన వర్చువల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. వాలెడిక్టరీ కార్యక్రమానికి ఘనాలోని బ్లూ క్రెస్ట్ విశ్వవిద్యాలయం నుండి డాక్టర్ తారకేశ్వర్ బరో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి మొత్తం 329 మంది పాల్గొనగా, భారతదేశం అంతటా అధ్యాపకుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది. డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి మాట్లాడుతూ ఎఫ్‌డిపి విజయంతో మేము థ్రిల్‌గా ఉన్నామని, ఈ కార్యక్రమంలో అందించబడిన జ్ఞానం, నైపుణ్యాలు పాల్గొనేవారి బోధన, పరిశోధన ప్రయత్నాలపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డా.ఎస్.రామలింగా రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.సతీష్ బాబు, డా.ఆర్.ఎండి. షఫీ, కోఆర్డినేటర్-ఎఫ్‌డిపి, శ్రీ. బి. శ్రీకాంత్, కోకోఆర్డినేటర్-ఎఫ్‌డిపి, అన్ని హెచ్‌డిలు, డీన్‌లు పాల్గొన్నారు.

మిట్స్ ఆధ్వర్యంలో ఓటర్స్ డే సందర్భంగా ర్యాలీ

విశాలాంధ్ర-మదనపల్లె:మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లోని కళాశాల యెన్.ఎస్.ఎస్ వారు కురబలకోట రెవిన్యూ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ఓటర్స్ డే సందర్భంగా అంగళ్లులో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురబల కోట తహశీల్ధార్ తపస్విని పట్టణ ప్రజలకు,విద్యార్థులకు ఓటు హక్కు పై నమోదు గురుంచి వివరించారు. కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ లో అన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ (వీహెచ్ఏ)ను మొబైల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని కూడా ఈ సేవలను పొందవచ్చు అన్నారు. ఓటరు నమోదు కోసం కొత్తగా దిగిన ఫొటోతో పాటు అడ్రస్, బర్త్ డీటెయిల్స్ కోసం పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, విద్యుత్ బిల్లు డిమాండ్ నోటీసు, గ్యాస్/బ్యాంక్ పాసుపుస్తకాలు వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం లో కురబలకోట అర్.ఐ బాల సుబ్రహ్మణ్యం, వి.అర్.వో ఖాదర్ బాషా, యెన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ రాజేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేలం పాటలు రద్దు ..ఆరో తేదీన బహిరంగ వేలం పాటలు

విశాలాంధ్ర బ్రహ్మంగారి మఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో ఈనెల 24న జరిగిన వేలం పాటలు సరైన పాటలురాకపోవడంతో తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని రేపు నెల ఆరో తేదీన బహిరంగ వేలం పాట నిర్ణయించడం జరుగుతుందని ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ పర్యవేక్షణలో దేవదాయ శాఖ ధర్మదాయ శాఖ అనుమతితోనే బహిరంగబలం పాట నిర్ణయిస్తామన్నారు భక్తుల్లో సమర్పించుకున్న తల వెంట్రుకలు, వేలం పాట డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చు 25,00,000,00,2025, నుండి 2026 వరకు వసూలు హక్కులు ఉంటాయన్నారు పోలేరమ్మ గుడి వద్ద డిపాజిట్ 1 ,00,000,00టెంకాయలు అమ్ముకునేందుకు హక్కునకు, పోలేరమ్మ గుడి కొబ్బరి వసూళ్లకు హక్కునకు,75,000,00, మరుగుదొడ్లు పరిశుభ్రత ను పార్క్ వద్ద ఉన్న హక్కునకు 75,000,00, మఠంనందు లెట్రిన్స్ పరిశుభ్రము హక్కు నాకు50,000,00 పాదరక్షకులు భద్రతకు వసూలు హక్కునకురూసుము,50,000,00 డార్నమెంట్ హాల్ లాకర్లు టిటిడి సమీపంలో వద్ద హక్కు నకు,1,000,00, దేవస్థానం సమీపంలో పుస్తకాల విక్రయించు హక్కు నకు, 1,000,00, టిటిడి లెటిన్స్ పరి శుభ్రతము వసూళ్లు హక్కునకు,50,000,00 చెల్లించి వేలంపట్ల పాల్గొనవచ్చని 1,4,2025 నుండి31,3,2026 వరకు శివరాత్రి ఆరాధన గురుపూజ మహోత్సవము జయంతి ఉత్సవము వరకు ఉంటుందన్నారు అనంతరం దేవస్థాన అభివృద్ధికి కొంతమంది ఆటంకం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ నందు సమాచారం అధికారులకు కూడా సమాచారాన్ని తెలియజేయడం జరిగిందని ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు వేలం పాటలో పాల్గొన్న రాజంపేట ఆలయ ఇన్స్పెక్టర్, జనార్ధన్ ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ఏపీజిబి రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని కడపలోని కొనసాగించాలి : ఎమ్మెల్సీ పిఆర్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఏపీజిబి రాష్ట్ర స్థాయి ప్రధాన కార్యాలయాన్ని కడపలోని కొనసాగించాలి అని ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు పట్టణంలోని పాత బస్టాండ్ నందు సేవ్ పబ్లిక్ సెక్టర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైకాపా, వామపక్షాలు, ప్రజా సంఘాలు పాల్గొన్నారు. అనంతరం సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయం ప్రకారం చూసిన, ఆర్థిక శాఖ మార్గదర్శకాళల్లో తొలి ప్రాధాన్యత ప్రకారం చూసిన ఏపీజీబీ రాష్ట్రస్థాయి ప్రధాన కార్యాలయాన్ని కడపలో కొనసాగించడమే సమూచి తమన్నారు. వ్యాపారం, టెక్నాలజీ, ఆర్.బి.ఐ అనుమతించిన చెస్ట్ సౌకర్యం, సొంత పవనాలు, ప్రజా భవనాలు విలీనం అవుతున్న సప్తగిరి, చైతన్య గోదావరి, ఏపీ వికాస్ బ్యాంక్ కంటే మిన్నగా ఏపీజీబీకే ఉన్నాయన్నారు. రూట్ మ్యాప్ పరపతి విధానం, చిన్న పరిశ్రమలకు అందించే తోడ్పాటు, వృత్తిదారులకు, వ్యాపార వర్గాలకు అందించే తోడ్పాటు ఇలా అన్ని అంశాలను పరిగణంలోకి తీసుకున్నప్పుడు, రాయలసీమ లాంటి వెనుకబడి ప్రాంతాలలో, రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఉంటేనే ఆ ఉరవడి కొనసాగుతుందన్నారు. కనుక ఈ ప్రాంతంలో ఉన్న ప్రజాప్రతినిధులు విజ్ఞప్తులను కూడా పరిగణంలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం విలీనం తర్వాత ఏర్పడబోయే రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని కడపలోని కొనసాగించాలని అమరావతికి తరలించవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి. మహమ్మద్, హజ్ కమిటీ మాజీ చైర్మన్ గౌస్ లాజం,పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు సుబ్బారెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, హనుమంతు రెడ్డి, బడిగింజల చంద్రమౌళి, సిపిఐ కార్యదర్శి ప్రసాద్, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రాయలసీమకు సంజీవని కడప ఉక్కు - ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది మాసాలు అవుతున్న కడప ఉక్కు పరిశ్రమ ఊసే లేదని, ఉక్కు పరిశ్రమపై నోరు మెదపకపోతే నిరంతర పోరాట కార్యక్రమాలు తప్పవని అఖిల భారతీయ యువజన సమైక్య నగర కార్యదర్శి సి.శివ నాగేంద్ర తెలిపారు. శనివారం నాడు కడప ఐటిఐ కళాశాలలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న కడప ఉక్కు పరిశ్రమ దుస్థితి మారడం లేదు అన్నారు.పాలకుల హామీలు నీటిమీద రాతలు లాగానే మిగిలిపోతున్నాయే కానీ కడప ఉక్కు పరిశ్రమ కు అడుగులు ముందుకు పడటం లేదు అన్నారు.నిత్యం కరువుతో అల్లాడుతున్న రాయలసీమ కు సంజీవని కడప ఉక్కు అని అన్నారు.ఇక్కడ ఉపాధి పరిశ్రమలు లేక చదువుకున్న యువత వలసలు వెళుతున్నారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఎన్నికల ముందు ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 11ఏళ్ళు అవుతున్న కనీసం 10 శాతం కూడా ఉద్యోగాలు భర్తీ చేయ లేదని అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలు అన్నీ ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తుందని వారు తీవ్రంగా విమర్శించారు. కడప ఉక్కు కోసం అధికార,ప్రతిపక్ష పార్టీలు కేంద్రాన్ని నిలదీయలేని పరిస్థితులలో వున్నాయని అన్నారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్రంలో కీలక బాధ్యత వహిస్తున్న నేపథ్యంలో కడప ఉక్కు కోసం కేంద్రాన్ని నిలదీసి నిధులు రాబట్టి పరిశ్రమ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు.రాబోవు రోజులలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కడప ఉక్కు కోసం నిరంతర పోరాటాల సాధన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి సంజీవ్, ఏఐవైఎఫ్ నాయకులు సురేష్,చంద్రశేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీని కలిసిన సిపిఐ ప్రతినిధి బృందం

విశాలాంధ్ర-కడప రూరల్ : నూతన జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జి.అశోక్ కుమార్‌ను శనివారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.నాగ సుబ్బారెడ్డి,పి.చంద్రశేఖర్, కెసి బాదుల్లా, జి.మద్దిలేటి, నాగేంద్ర కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు కాపాడాలని, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపాలని, గంజాయి విక్రయాలపై విస్తృత దాడులు నిర్వహించాలని, కడప నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

భారతి సిమెంట్స్ సహకారం మరువలేనిది :ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం నగర పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు ఇక్కడి భారతి సిమెంట్స్ పరిశ్రమ యాజమాన్యం తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి పేర్కొన్నారు. శనివారం కమలాపురం పట్టణ పరిధి 6,9,11 వార్డులలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్యం, వైద్యం, డ్రైనేజీ, సిమెంటు రోడ్లు, పాఠశాలలను అభివృద్ధి పరుస్తున్న తరుణంలో భారతి సిమెంట్స్ పరిశ్రమ తమవంతు పాత్ర పోషించేందుకు సిద్ధపడడం హర్షనీయమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి పరిశ్రమ సహకారం మరువలేనిదన్నారు. అంతకుముందు అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులతో ఎమ్మెల్యే చైతన్య ముచ్చటించడం విశేషం. కాగా మండలంలో స్వచ్ఛసేవా కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం, గ్రామాల అభివృద్ధికి కూడా భారతి సిమెంట్స్ పరిశ్రమ యాజమాన్యం సహకరించాలని ఎమ్మెల్యే చైతన్య కోరారు.

27న కలెక్టరేట్‌కు టిడ్కో లబ్ధిదారులు తరలిరండి :సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ

విశాలాంధ్ర-కడప రూరల్ : కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు నగరంలో 2 సెంట్ల ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న టిడ్కో ఇళ్లను వెంటనే పరిపూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని సోమవారం కడప కలెక్టరేట్ వద్ద జరిగే ఆందోళనలో ఇళ్ల కోసం ఎదురు చూస్తున్న టిడ్కో ఇళ్ల లబ్ధిదారులందరూ పాల్గొనాలని సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ పేర్కొన్నారు. స్థానిక సరోజినీ నగర్ మరియు చలమారెడ్డి పల్లె వద్ద నిర్మించిన దాదాపు 2432 టిడ్కో ఇళ్లకు మౌలిక వసతులు విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు తదితర కనీస సౌకర్యాలు కల్పించి లబ్ధిదారులకు అప్పజెప్పకుండా గత ప్రభుత్వం ఐదేళ్లు పట్టించుకోలేదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏడు నెలలుగా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. నాడు జగన్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో ఇళ్లను తాకట్టుపెట్టి అప్పుడు తెచ్చుకొని వైసిపి పార్టీ కలర్ పెయింట్ వేసింది తప్పితే మౌలిక వసతులు కల్పించని దౌర్భాగ్య స్థితి నాటి ప్రభుత్వానిదన్నారు. 25 వేల నుండి , 50 వేలు, లక్ష రూపాయలు చొప్పున దాదాపు కోటి 65 లక్షల రూపాయలు డిపాజిట్లు రూపంలో కట్టిన వందలాది మంది టిడ్కో లబ్ధిదారులు ఏళ్ళ తరబడి ఎదురు చూస్తున్నారన్నారు. షేర్ వాల్ టెక్నాలజీ తో నాటి చంద్రబాబు ప్రభుత్వం ప్రారంభించిన ఈ టిడ్కో ఇళ్లకు తగు నిధులు వెంటనే కేటాయించి మౌలిక వసతులు పరిపూర్తి చేసి లబ్ధిదారులకు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం తగు చర్యలు వెంటనే చేపట్టాలని 27వ తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు కడప కలెక్టరేట్ వద్ద జరిగే ఇళ్ళ పోరాటంలో టిడ్కో లబ్ధిదారులందరూ పాల్గొనాలన్నారు.

పశు ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-సుండుపల్లె : పశు ఆరోగ్య ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ కె విజయ్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్నగొల్లపల్లి పంచాయతీ, పాతజంగంపల్లి,సరిరెడ్డిగారిపల్లె,గ్రామాలలో శనివారం పశు ఆరోగ్య శిబిరాలు ఎర్పాటు చేసి 46 పశువులకు ప్రథమ చికిత్స , 13 గర్భకోశా సమస్య గల పశువులకు, 7 పశువులకు కుత్రిమ గర్భధారణ, 11 పశువులకు సూలు పరీక్ష, 42 పశువులకు 64 దూడలకు 735 గొర్రెలకు మేకలకు నట్టాలనివారణ మందులు, 410 గొర్రెలకు పారుడు వ్యాధికి వాక్సిన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డా కె. విజయ కుమార్ సహాయ సంచలకులు,డా వెంకటేశ్వర రెడ్డి,సుండుపల్లి పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : సీపీఎస్, జీపీఎస్ పింఛను పథకాలు ఉద్యోగ, ఉపాధ్యాయులను తప్పు దారి పట్టించే పథకాలు అని ఆకలి మంటతో రోడ్డు ఎక్కితే వారి మీద గత ప్రభుత్వం అన్యాయంగా అక్రమ కేసులు బనాయించి మానసిక క్షోభకు గురి చేసింది.అయితే తర్వాత ఏర్పడిన కూటమి ప్రభుత్వం తదితర ఉద్యమాలలో ఉద్యోగ ఉపాధ్యాయులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని హామీ ఇచ్చింది.కానీ ఇంతవరకు ఆదిశగా అడుగులు వేయకపోవడం చాలా బాధాకరం.కావున వెంటనే ప్రభుత్వం స్పందించి అక్రమ కేసులు ఎత్తివేయాలని ఎస్టీయు సీపీఎస్ కమిటీ కన్వీనర్ సుబ్రమణ్యం డిమాండ్ చేశారు.అదే విధంగా ప్రభుత్వ భాగస్వామ్య నూతన పింఛను పథాకాల వల్ల సీపీఎస్ ఉద్యోగులకు తీరని ఆర్థిక నష్టం వాటిల్లితుంది.కావున ప్రభుత్వం వెంటనే పాత పింఛను అమలు చేసి సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలలో వెలుగు నింపాలని ఆకాంక్షించారు.

సామాజిక సేవలకు మారుపేరు వాసవి క్లబ్

విశాలాంధ్ర-పులివెందుల: వాసవి క్లబ్ సామాజిక సేవలకు మారుపేరు అని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి రొట్టెల వినోద్ కుమార్, ,మిట్టా మహేశ్వర గుప్తా, మెంటా హరిశంకర్ లు తెలిపారు. పులివెందుల పట్టణంల పరిధిలోని శ్రీ కన్యాకాపరమేశ్వరిదేవి ఆలయంలో వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అనంతరం నిరుపేదలకు నిత్యావసరాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో పేదలను గుర్తించడం, వారిని ఆదుకునే దిశగా సేవలందించడం క్లబ్ ముఖ్య ఉద్దేశం అన్నారు. పులివెందుల పట్టణంలో మూడు కుటుంబాలను నిరుపేదలుగా ఎంపిక చేశామన్నారు. వీరికి ఏడాది పొడవునా ప్రతినెల నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తామని వారు వెల్లడించారు. 1961 అక్టోబర్ ఒకటో తేదీన హైదరాబాదులో కల్వకుంట్ల చంద్రసేన గుప్తా వాసవి క్లబ్ ను స్థాపించారన్నారు. మొదట 11 మంది సభ్యులతో ప్రారంభమైన వాసవి క్లబ్ 2008 డిసెంబరులో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 1800 క్లబ్ లు, అలాగే 93 వేల మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా ను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక సేవలకు అంకితమవుతామని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి వీరిచే ప్రమాణ స్వీకారం చేయించిన డిస్టిక్ వి 206 ఏ గవర్నర్ ముచ్చర్ల రాధాకృష్ణమూర్తి, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ అనుమల వేణుగోపాల్, క్యాబినెట్ కోశాధికారి పబ్బతి గోపాల్, డిస్టిక్ వైస్ గవర్నర్ పెండ్యాల విజయకుమార్, వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త రవికుమార్, పులివెందుల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డేసు శ్రీనివాసులు, వాసవి క్లబ్ స్టార్టెడ్ అధ్యక్షులు మాలపాటి విజయకుమార్, కొప్పరపు రాజేంద్రప్రసాద్, పబ్బతి దక్షిణామూర్తి, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ దినేష్ కుమార్, పట్టాభి రామయ్య, రీజనల్ చైర్ పర్సన్ నాగభూషణం, జోన్ చైర్ పర్సన్ మహేంద్ర బాబు, ఆర్యవైశ్య సంఘం నాయకులు మిట్టా శ్రీహరి, కాంబోజి గంగాధర, కామిశెట్టి త్రివేణి కుమార్, మేడా రమణయ్య, మేడా హరిశ్చంద్రప్రసాద్, దుద్దె పుల్లయ్య, మిట్ట రామ్మోహన్, పెనుజూరు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.